www.kalamjyothi.com

కలంజ్యోతి

తెలుగు దినపత్రిక

శనివారం
03.10.2026





ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

గాంధీజీ ఆశయాలు భావితరాలకు చేరాలి

బాపూఘాట్‌లో డిజిటల్ మ్యూజియం



కలంజ్యోతి, హైదరాబాద్ : జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా లంగర్ హౌస్‌లోని బాపూ ఘాట్‌లో బాపూజీ చిత్రపటానికి రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. సత్యం, అహింసలతో కూడిన గాంధీజీ మార్గం నేటి సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు, ఉన్నత ఆశయాలను భావితరాలకు చేరువ చేయాలనే సంకల్పంతో బాపూ ఘాట్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ మ్యూజియాన్ని ఈ సందర్భంగా ప్రారంభించారు. గాంధీజీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు.



హనుమాన చాలీసానే నాకు ధైర్యాన్నిచ్చింది

174 మంది ప్రాణాలను కాపాడిన కెప్టెన్ స్మిత్

పైలట్ సాహసం.. ప్రధాని అభినందన!

"గాల్లో వేల అడుగుల ఎత్తులో విమానం దూసుకెళ్తోంది.. సరిగ్గా అదే సమయంలో కాక్‌పిట్‌లోనే కూర్చున్న సహచర పైలట్ ఒక్కసారిగా ఉన్మాదిలా మారి కత్తితో నెత్తుటి దాడికి తెగబడ్డాడు. ఒళ్లంతా తీవ్ర గాయాలతో రక్తం ఏరులై పారుతున్నా, విమానం వేగంగా నేలకూలుతున్న భీతావహ పరిస్థితుల్లోనూ ఆ పైలట్ ఏమాత్రం వెన్నుచూపలేదు. శరీరంలో సత్తువ నశిస్తున్నా, చావు అంచుల్లో నిలబడి 174 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడేందుకు ఆ భారత సంతతి కెప్టెన్ స్మిత్ మచ్చార్ ప్రదర్శించిన అద్భుత సాహసం, తెగువ ప్రపంచాన్నే నివ్వెరపరుస్తోంది. ఆ పెను మృత్యుంజయుడి పోరాటానికి యావత్ భారతావనితో పాటు ప్రధాని నరేంద్ర మోడీ సైతం శిరస్సు వంచి సెల్యూట్ చేశారు.

6లో..

కలంజ్యోతి, న్యూఢిల్లీ

నన్నే ఎమ్మెల్యేగా ప్రకటించాలి!

- ఖైరతాబాద్ ఉపఎన్నికపై విజయారెడ్డి వాదన
- ఎన్నికల పిటిషన్ తేలే వరకు ఉపఎన్నిక వద్దు



5లో..

కలంజ్యోతి, హైదరాబాద్ : ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానానికి సంబంధించి 2023 ఎన్నికల్లో దానం నాగేందర్ గెలుపు చెల్లదని న్యాయస్థానం తేల్చితే తననే ఎమ్మెల్యేగా ప్రకటించాలని కాంగ్రెస్ నాయకురాలు పి.విజయారెడ్డి

మిగతా 2లో..

కలంజ్యోతి
తెలుగు దినపత్రిక
శనివారం 03.10.2026
2
www.kalamjyothi.com

గాంధీజీ మార్గంలో నడవాలి



కలంజ్యోతి, ఎల్లారెడ్డిపేట. (అక్టోబర్ 2) : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్, పంచాయతీ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు.. సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత వంటి గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, చిత్రలేఖన పోటీలు చేపట్టి బాపూజీ త్యాగాలను స్మరించుకున్నారు. ఆయా కార్యక్రమంలో ఎంపీడీవో సత్తయ్య, తహసిల్దార్ దివ్య జ్యోతి, సీఐ వెంకటేష్, ఎస్సై రమేష్, సర్పంచ్ ఎలగందుల నరసింహులు, సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సూడిది రాజేందర్, ప్రధానోపాధ్యాయులు మనోహరచార్యులు, కరస్పాండెంట్ ఎండి లతీఫ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, ఉప సర్పంచ్ బందారపు బాలెడ్డి, పంచాయతీ కార్యదర్శి కృష్ణ యాదవ్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొమ్మకంటి రవీందర్ గుప్తా, ప్రతినిధులు బొమ్మకంటి రాజయ్య గుప్తా, గంప నాగేంద్రం గుప్తా, రేవూరి లక్ష్మీనారాయణ గుప్తా, బచ్చు ఆంజనేయులు గుప్తా, బొమ్మకంటి శ్రీనివాస్ గుప్తా, రాము గుప్తా, కాంగ్రెస్ నాయకులు సద్ది లక్ష్మారెడ్డి, షేక్ గౌస్, గుండాడి రామ్ రెడ్డి, చెన్ని బాబు, బి పేట రాజ్ కుమార్, బండారి బాలెడ్డి, నంది కిషన్, మేగి నరసయ్య, పందిళ్ళ లింగం గౌడ్, ఎడ్ల సందీప్, పందిర్ల పరశురాములు గౌడ్, బాలయ్య గౌడు, మిర్యాల్ కర్ చందు, దోంతి రాజేందర్‌రెడ్డి, మెండే శ్రీనివాస్ యాదవ్, సందు



పట్ల లక్ష్మారెడ్డి, అంతేర్పుల తిరుపతి, గుండాడి వెంకట్రెడ్డి, పారిపెల్లి రాంరెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



దేశవిముక్తి ప్రదాత గాంధీజీ

కలెక్టర్ భవేశ్ మిశ్రా

కలంజ్యోతి, నిర్మల్. (అక్టోబర్ 2) : దేశానికి ఆంగ్లేయుల పాలన నుంచి విముక్తి ప్రసాదించిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని కలెక్టర్ భవేశ్ మిశ్రా కొనియాడారు. కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన బాపూజీ జయంతి వేడుకల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ యావత్తు దేశాన్ని స్వాతంత్ర్య సంగ్రామంలో సంఘటితం చేసి శాంతి, అహింసా మార్గాల్లో నడిపించిన గొప్ప నేత గాంధీజీ అని పేర్కొన్నారు. బాపూజీ జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని, ఆయన చూపిన బాటలో పయనిస్తూ సమాజంలోని రుగ్మతల నిర్మూలన, దేశ పురోగతి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ఇన్‌ఛార్జ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ రాథోడ్ రమేష్ మాట్లాడుతూ గాంధీజీ శాంతి, సత్యం, అహింసలతో దేశానికి స్వేచ్ఛను అందించారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గాంధీజీకి ఘన నివాళి

కలంజ్యోతి, హుత్నూర. (అక్టోబర్ 2) : మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మండల పరిధిలోని దౌల్తాబాద్ గ్రామపంచాయతీ వద్ద బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంగీత నర్సింలు, ఉప సర్పంచ్ శేఖర్ గౌడ్ మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి, సహనం అనే విలువలను ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. స్వాతంత్ర్య సమరంలో ఆయన చూపిన మార్గం, ప్రజలను ఏకం చేసిన నాయకత్వం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, సామాజిక న్యాయంతో కూడిన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన ఆలోచనలు భావితరాలకు నిత్య మార్గదర్శకాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో మజర్ అలీ, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, పలు పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గాంధీ ఆలోచనలు మార్గదర్శకం

పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు మానయ్య

కలంజ్యోతి, సంగారెడ్డి. (అక్టోబర్ 2) : జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు మానయ్య, జిల్లా బాధ్యులు ఆకుల నరేందర్ మాట్లాడుతూ గాంధీజీ చూపిన అహింసా మార్గం, ప్రజలను ఏకం చేసిన నాయకత్వం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, సామాజిక న్యాయంతో కూడిన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన ఆలోచనలు భావితరాలకు నిత్య మార్గదర్శకాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ ప్రధాన కార్యదర్శి ప్రభు, గౌరవ అధ్యక్షులు తులసిరామ్ రాథోడ్, పూర్వ అధ్యక్షులు దేవిసింగ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.






గాంధీజీ ఆశయాలు ఆచరణీయం

ఎంపీడీవో సాయి శివానంద్

కలంజ్యోతి, చెన్నారావుపేట. (అక్టోబర్ 2) : మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి, పరిశుభ్రత, సామాజిక సమానత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని ఎంపీడీవో సాయి శివానంద్ పిలుపునిచ్చారు. మండలంలోని అమీనాబాద్ గ్రామంలో నిర్వహించిన గాంధీ జయంతి గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామాల ప్రగతి, పారిశుద్ధ్యం, సంక్షేమ పథకాల అమలులో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమన్వయంతో సాగాలని సూచించారు. గ్రామీణ కుటుంబాలకు ఏటా 125 రోజుల వేతన ఉపాధి పథకం కింద జాబ్‌కార్డులతో పని పొందవచ్చని, రహదారులు, నీటి సంరక్షణ, ఇంకుడు గుంతలు, చెరువుల అభివృద్ధి పనులను



సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండా జగదీశ్, సర్పంచ్ దార రంజిత్, ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, ఈసీ కిషోర్, టీపీ మనోహర్, పంచాయతీ కార్యదర్శి సుమలత రెడ్డి, వెటర్నరీ డాక్టర్ కర్ణాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ రాములు, వార్డు సభ్యులు, డైరెక్టర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



53 సార్లు ఆపన్నులకు ప్రాణదానంరక్తదానంలో యువత ముందుండాలి : వంగ గిరిధర్‌రెడ్డి

25 ఏళ్లుగా రక్తదానం!

కలంజ్యోతి, ఎల్లారెడ్డిపేట. (అక్టోబర్ 2) : ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడాలనే సంకల్పంతో గత 25 ఏళ్లుగా నిరంతరాయంగా 53 సార్లు రక్తదానం చేస్తూ మానవత్వానికి ప్రతీకగా నిలుస్తున్నారు బ్లడ్ బ్యాంక్ సహాయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు వంగ గిరిధర్‌రెడ్డి. సరిగ్గా పాతికేళ్ల క్రితం మహాత్మా గాంధీ జయంతి రోజున రక్తదానాన్ని ప్రారంభించిన ఆయన సేవా ప్రయాణం నేటికీ కొనసాగుతోంది. స్వచ్ఛంద సంస్థ ద్వారా రక్తదానంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తూ అవసరమైన బాధితులకు రక్తాన్ని సమకూరుస్తున్నారు. ఇప్పటివరకు హైదరాబాద్‌లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్, పుట్టపర్తితో పాటు పలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో రక్తదానం చేసిన ఆయన, గాంధీ జయంతి సందర్భంగా సిద్దిపేట ప్రభుత్వ జనరల్ బ్లడ్ సెంటర్‌లో మరోసారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు.



రక్తదానంలో యువత ముందుండాలి..

పాతికేళ్లుగా రక్తదానాన్ని ఒక బాధ్యతగా కొనసాగిస్తున్న గిరిధర్‌రెడ్డి సేవలను మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ పార్టీల ప్రతినిధులు, సర్పంచులు, సంఘాల నేతలు, యువకులు, విద్యావేత్తలు కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ద్వారా మరొకరి ప్రాణాన్ని కాపాడే గొప్ప అవకాశం లభిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని, ప్రాణదాతలుగా నిలిచేందుకు యువత ఎల్లప్పుడూ ముందంజలో ఉండాలని పిలుపునిచ్చారు.

కలంజ్యోతి

తెలుగు దినపత్రిక

3

శనివారం 03.10.2026

www.kalamjyothi.com



గాంధీజీకి ఘన నివాళులు

కలంజ్యోతి, ఎల్లారెడ్డిపేట. (అక్టోబర్ 2) : మండల కేంద్రంలోని బీఆర్ఎస్, జెడ్పీటీసీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షులు వరస కృష్ణహరి ఆధ్వర్యంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలు, చూపిన అహింసా మార్గం, పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ నిత్య ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మీసం రాజన్న, ఆకుల మురళీమోహన్ గౌడ్, ఎడ్ల సందీప్, పరుశురాంగౌడ్, నేవూరి వెంకట నరసింహారెడ్డి, గుండాడి వెంకట్రెడ్డి, లింగాల సందీప్, హసన్ భాయ్, తోట రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



గాంధీజీ ఆశయాలతో ముందుకు సాగాలి

మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి

కలంజ్యోతి, నిర్మల్ (అక్టోబర్ 2) : మహాత్మా గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని గాంధీ పార్కులో గల బాపూజీ విగ్రహానికి నియోజకవర్గ ఇన్‌చార్జి కూచాడి శ్రీహరి రావుతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, అహింసా మార్గంలో యావత్ దేశాన్ని నడిపించి స్వాతంత్ర్య ఉద్యమానికి గాంధీజీ సరైన దిశానిర్దేశం చేశారని కొనియాడారు. బాపూజీ చాటిచెప్పిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ జీవితంలో అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సేవా దృక్పథంతో బాధ్యతలు నిర్వర్తించాలి

బీజేపీ జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి దుంపెన స్రవంతి

అంగన్‌వాడీలకు సత్కారం





కలంజ్యోతి, ఎల్లారెడ్డిపేట (అక్టోబర్ 2) : బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపుమేరకు మండల కేంద్రంలో చేపట్టిన అంగన్ మిలన్ సేవ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలను ఘనంగా సత్కరించారు. బీజేపీ జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి దుంపెన స్రవంతి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో ఎల్లారెడ్డిపేట 1వ సెంటర్ టీచర్ కొర్రి సునీత, ఆయా పెంటం భారతమ్మ, 2వ సెంటర్ టీచర్ నేవూరి నర్మద, 3వ సెంటర్ టీచర్ మల్లారం అరుణ, ఆయా శిరీష, 4వ సెంటర్ ఎం. కవిత, ఆయా యాదమ్మ, 5వ సెంటర్ టీచర్ కృష్ణవేణి, ఆయా సత్తెమ్మ, 6వ సెంటర్ టీచర్ బాల్ నర్సమ్మ, ఆయా రేణుక, 7వ సెంటర్ టీచర్ రేణుక, ఆయా రవళికలకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా గర్భిణులకు శ్రీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు దాసరి పూర్ణిమ, నాయకులు గంట బాలకిషన్ గౌడ్, నేవూరి శ్రీనివాస్ రెడ్డి, అంతేరుపుల తిరుపతి, కిరణ్ నాయక్, చందుపట్ల లక్ష్మారెడ్డి, దాసరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో దంపతుల మృతి

పొలంలో విద్యుత్ వైరు తగిలి దుర్మరణం



కలంజ్యోతి, ఎల్లారెడ్డిపేట. (అక్టోబర్ 2) : పంటను అడవిజంతువులబారినుంచికాపాడుకునేందుకు పొలంలో ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు ప్రమాదవశాత్తు తగిలి భార్యాభర్తలు మృతి చెందిన విషాద సంఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. గంభీరావుపేట కేంద్రానికి చెందిన గంట దేవయ్య (65), ఆయన భార్య గంట లక్ష్మి (58) గ్రామంలోని భూమిని కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నారు. అడవి జంతువులు పంటలోకి రాకుండా ఉండేందుకు స్టార్టర్ డబ్బా నుంచి పొలం చుట్టూ విద్యుత్ వైర్లు అమర్చారు. గురువారం సాయంత్రం పొలం వద్దకు వెళ్లిన దంపతులు ఇద్దరూ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. శుక్రవారం ఉదయం స్థానిక రైతు గొల్ల నిశాంత్ మృతదేహాలను గమనించి వారి కుమార్తె గంధ్యాడపు భాగ్యలక్ష్మికి సమాచారం అందించారు. మృతుల కుమార్తె ఇచ్చిన ఫిర్యాదు మేరకు గంభీరావుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

గాంధీ ఆదర్శాలు పాటించాలి

సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఓ. వెంకటేష్

కలంజ్యోతి, ఎల్లారెడ్డిపేట. (అక్టోబర్ 2) : జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐ ఓ. వెంకటేష్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన అహింస, సత్యం, శాంతి, సామరస్యాల మార్గాన్ని ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో పాటించాలని సూచించారు. బాపూజీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు సమాజంలో శాంతిభద్రతలు, సోదరభావం, స్వచ్ఛతను పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎన్. రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



గాంధీ, శాస్త్రి ఆశయాలు ఆదర్శం

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న

కలంజ్యోతి, చెన్నారావుపేట (అక్టోబర్ 2) : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, అహింసలతోనే ఏదైనా సాధించవచ్చని గాంధీజీ ప్రపంచానికి చాటిచెప్పారని, 'జై జవాన్.. జై కిసాన్' నినాదంతో శాస్త్రి దేశ రక్షణ, రైతుల ప్రాధాన్యతను చాటారని కొనియాడారు. వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బానోత్ పత్తి నాయక్, ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్, మురహరి రవి, వర్కింగ్ ప్రెసిడెంట్లు అనుముల కుమారస్వామి, కొండవీటి ప్రదీప్ కుమార్, ఎండీ రఫీ, కుసుమ నరేందర్, మనోజ్ కుమార్, మాజీ సర్పంచులు కుండె మల్లయ్య, బోడ సమూ నాయక్, గుగులోతు లాలు, గుగులోతు స్వామి నాయక్, శ్రీధర్ రెడ్డి, నాయకులు సాంబయ్య, కృష్ణ, రమేష్, మురళి నాయక్, భిక్షపతి, విజయ్, సంపత్, చిన్ను తదితరులు పాల్గొన్నారు.

కలంజ్యోతి
తెలుగు దినపత్రిక
4
శనివారం 03.10.2026
www.kalamjyothi.com

అక్రిడిటేషన్లలో డీపీఆర్వో కొర్రీలు!

- అర్హులైన జర్నలిస్టులకు తీరని అన్యాయం
- తీరు మారకపోతే గుణపాఠం తప్పదు
- టీయూడబ్ల్యూజే (ఐజేయూ)





కలంజ్యోతి, నాగర్‌కర్నూల్. (అక్టోబర్ 2) : జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి (డీపీఆర్వో) తీరు వల్ల మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర నాయకులు వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి. విజయ్ కుమార్, సురేష్ కుమార్ మండిపడ్డారు. ఐజేయూ పిలుపుమేరకు జిల్లా కేంద్రంలో బస్టాండ్ చౌరస్తా నుంచి అంబేద్కర్ కూడలి మీదుగా గాంధీ పార్క్ వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో పాత్రికేయులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. నిబంధనల ప్రకారం అర్హతలు ఉన్నప్పటికీ డీపీఆర్వో ఉద్దేశపూర్వకంగా కొర్రీలు పెడుతూ అక్రిడిటేషన్ కార్డులు రాకుండా అడ్డుకుంటున్నారని, కలెక్టర్, కమిషనర్లను సైతం తప్పుదోవ పట్టిస్తున్నారని నేతలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

తీరు మార్చుకోకపోతే పోరాటం ఉధృతం

జర్నలిస్టుల హక్కులు, స్వేచ్ఛను కాలరాసే అధికారం ఎవరికీ లేదని, అధికారులు తమ పరిధిని దాటి వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని నాయకులు హెచ్చరించారు. ఇప్పటికైనా డీపీఆర్వో తన వైఖరిని మార్చుకుని అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేసి తగిన గుణపాఠం చెబుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ తాలూకా అధ్యక్షులు సందు యాదగిరి, టౌన్ అధ్యక్షులు బొడ్డుపల్లి మల్లేష్, కొల్లాపూర్ తాలూకా అధ్యక్షులు రాజు గౌడ్, కల్వకుర్తి అధ్యక్షులు కాస్తూరి శ్రీనివాసులు, అచ్చంపేట సాయిబాబా, నియోజకవర్గ, జిల్లా, తాలూకా కార్యవర్గ సభ్యులు, పాత్రికేయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

సమగ్ర మీడియా కమిషన్ తక్షణావసరం : టీయూడబ్ల్యూజే (ఐజేయూ)



కలంజ్యోతి, నిర్మల్. (అక్టోబర్ 2) : దేశవ్యాప్తంగా పనిచేస్తున్న పాత్రికేయుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో డిమాండ్స్ డే నిరసన కార్యక్రమం చేపట్టారు. జిల్లా అధ్యక్షులు కొండూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి భూమయ్య నేతృత్వంలో గాంధీ పార్క్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించి బాపూజీ విగ్రహానికి, అనంతరం ఆర్డీవో దేవిదాస్ ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొండూరి రవీందర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సమగ్ర మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, పాత్రికేయులు, మీడియా సంస్థల రక్షణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. శారీరక దాడులు, ఆన్‌లైన్ వేధింపుల నుంచి స్వతంత్ర పత్రికా రంగాన్ని కాపాడాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి..

ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే నగదు రహిత చికిత్స కోసం హెల్త్ కార్డులు మంజూరు చేయాలని నేతలు డిమాండ్ చేశారు. ఈ నిరసనకు వివిధ రాజకీయ పార్టీలు, వామపక్షాల నేతలు మద్దతు పలికారు. కార్యక్రమంలో ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు గాండ్ల రాజశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సోమ ప్రమోద్ రెడ్డి, జిల్లా కోశాధికారి ప్రశాంత్, ఉపాధ్యక్షులు మనోజ్, వేణు, అశోక్, రవీందర్, సంయుక్త కార్యదర్శి హనుమాండ్లు, జిల్లా కమిటీ సభ్యులు మధు, రవి కుమార్, రాజేశం, లింగేష్, షిండే మహేష్, గౌతమ్, ఖానాపూర్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు సట్ల శంకర్, కైసర్, సంకేత్, పర్వేజ్, సాజిద్, రాకేష్, ఉస్మాన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ విలువలు శిరోధార్యం

ఎస్పీ జానకి షర్మిల



కలంజ్యోతి, నిర్మల్. (అక్టోబర్ 2) : గాంధీజీ చూపిన విలువలు నేటి సమాజానికి ఆచరణీయాలని ఎస్పీ జానకి షర్మిల అన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి జిల్లా ఎస్పీ జానకి షర్మిల పూల మాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన చూపిన సత్యం, అహింస, శాంతి, సహనం, ధర్మం వంటి విలువలు నేటి సమాజానికి కూడా ఎంతో ఆదర్శప్రాయమని అన్నారు. అహింసా మార్గాన్ని అనుసరిస్తూ గాంధీజీ దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించి ప్రజల్లో ఐక్యత, దేశభక్తి స్ఫూర్తిని నింపారని పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయడం, వారి భద్రతకు భరోసా కల్పించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ విధులను అంకితభావంతో నిర్వహించాలని పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రామ్ నిరంజన్, రామకృష్ణ, ఆర్ఎస్ఐ లు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



వాణి నికేతన్ ఉపాధ్యాయులకు పురస్కారం

కలంజ్యోతి, ఇల్లంతకుంట (అక్టోబర్ 2) : మండల కేంద్రంలోని వాణి నికేతన్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తీగల రమేష్, సంతోష్‌కుమార్ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై సత్కారం పొందారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో జిల్లా అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వీరిని అతిథులు ఘనంగా సన్మానించారు. విద్యార్థులను చదువుతో పాటు అన్నిరంగాల్లో తీర్చిదిద్దేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మహేష్ బి.గితే, సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు, రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి, డీటీవో శ్రీనివాస్, డీఎస్పీ నాగేంద్రచారి, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు. పురస్కారం పొందిన రమేష్, సంతోష్‌కుమార్‌ను వాణి నికేతన్ కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనిధి, తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

30 పడకల దవాఖానను అందుబాటులోకి తేవాలి



కలంజ్యోతి, ఎల్లారెడ్డిపేట (అక్టోబర్ 2) : ఎల్లారెడ్డిపేట మండలానికి 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి మంజూరై ఐదేళ్లు గడుస్తున్నా పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురాకపోవడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి భవనం నిరుపయోగంగా మారడంతో సాధారణ, అత్యవసర వైద్య సేవలు, ప్రసూతి, శస్త్రచికిత్సల కోసం రోగులు జిల్లా కేంద్రానికో, ప్రైవేటు ఆసుపత్రులకో పరుగులు తీయాల్సిన దుస్థితి నెలకొంది. ప్రైవేట్ దవాఖానల్లో భారీ బిల్లులు భరించలేక నిరుపేద కుటుంబాలు అప్పులపాలవుతున్నాయని, సమయానికి వైద్యం అందక పలువురు ప్రాణాలు కోల్పోతున్నారని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి వైద్యులు, సిబ్బందిని నియమించి, అవసరమైన పరికరాలతో 30 పడకల ఆసుపత్రిని తక్షణమే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు.



బాధిత కుటుంబానికి అండగా..

కలంజ్యోతి, ఇల్లంతకుంట (అక్టోబర్ 2) : మండలంలోని తాళ్లపెల్లి గ్రామానికి చెందిన బంగారి రాజు ఇటీవల అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబాన్ని స్థానిక శ్రీరామ్ సేన యూత్ సభ్యులు పరామర్శించారు. శుక్రవారం మృతుడి తల్లిదండ్రులకు 25 కిలోల బియ్యం, 5 లీటర్ల వంట నూనె, రూ.2 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి ధైర్యం చెప్పారు. కష్ట సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచి మానవత్వం చాటుకున్న శ్రీరామ్ సేన యూత్ సభ్యులను గ్రామస్తులు అభినందించారు.

కలంజ్యోతి

తెలుగు దినపత్రిక

5

శనివారం 03.10.2026

www.kalamjyothi.com



శ్రీకృష్ణ గోశాలలో గరుకుస్తంభం

కలంజ్యోతి, ఇల్లంతకుంట (అక్టోబర్ 2) : మండల కేంద్రంలోని శ్రీకృష్ణ గోశాలలో కరీంనగర్‌కు చెందిన అన్నేమల్ల రాజేందర్ కుమార్ గరుకు స్తంభాన్ని ఏర్పాటు చేయించి, ప్రత్యేక అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లంతకుంట శ్రీకృష్ణ గోశాలలో గరుకు స్తంభం ప్రతిష్ఠించే భాగ్యం దక్కడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. గోసేవ చేయడం వల్ల ముక్కోటి దేవతలను ఆరాధించినంత పుణ్యఫలం దక్కుతుందని, గోవుల సంరక్షణ, గోశాల పురోగతికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పురోహితులు సాయి సందీప్ శర్మ, నాగలింగం శర్మ, గోశాల నిర్వహణ కమిటీ అధ్యక్షులు అయ్యన్నగారి హరికృష్ణ రెడ్డి, కునబోయిన బాలరాజు, సంరక్షకులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవాలి


కలంజ్యోతి, నర్సంపేట (అక్టోబర్ 2) : వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పార్టీ నర్సంపేట రూరల్ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరాములు, నేతలు కోడారి రవి, మోటూరి రవి పిలుపునిచ్చారు. మండల ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలని సూచించారు. గ్రామాల వారీగా ఓటర్ల వివరాలు సేకరిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో నాయకులు బండారి రమేష్, పెద్ది శ్రీనివాస్ రెడ్డి, గడ్డం కొమురయ్య, గొడిశాల రాంబాబు, పెండ్యాల స్వామి, మంచీక హరీష్ తదితరులు పాల్గొన్నారు.



గాంధీజీ ఆశయాలు ఆదర్శనీయం

సర్పంచ్ భూక్య ఉమా మోహన్‌నాయక్

కలంజ్యోతి, చెన్నారావుపేట (అక్టోబర్ 2) : మండలంలోని బోడ మాణిక్యం తండా గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. సర్పంచ్ భూక్య ఉమా మోహన్ నాయక్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ చూపిన అహింసా మార్గాన్ని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నౌషా, అంగన్‌వాడీ టీచర్ స్వరూపరాణి, సొసైటీ డైరెక్టర్ చిప్ప లక్ష్మయ్య, వెంకన్న, సిహెచ్ నరసింహ, భూక్య జగ్గ, బాధావత రవీందర్, సిహెచ్ రణిజ, బోడ హరిసింగ్, భూక్య బొజ్జ తదితరులు పాల్గొన్నారు.



గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి

సర్పంచ్ భూక్య బుజ్జిసురేష్

కలంజ్యోతి, చెన్నారావుపేట (అక్టోబర్ 2) : మండలంలోని అక్కల్‌చెడ గ్రామపంచాయతీలో సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి, అనంతరం మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా 360 పనులకు శ్రీకారం చుట్టామని, 125 పనిదినాలను సద్వినియోగం చేసుకుంటూ కూలీలు గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సభలో తాగునీరు, పారిశుద్ధ్యం, అంతర్గత రహదారులు, సంక్షేమ పథకాల అమలు తదితర ప్రజా సమస్యలపై చర్చించగా, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అరుణ, పంచాయతీ కార్యదర్శి షాహెద్, ఉప సర్పంచ్ కక్కెర్ల రజితశ్రీను, వార్డు సభ్యులు తూటి రాణి శ్రీను, బాధావత్ సురేష్, కోరే మల్లయ్య, టీఏ శ్రీకాంత్, వీవో అధ్యక్షురాలు ముత్యం సరస్వతి, ఏఎన్ఎం మంజుల, అంగన్‌వాడీ టీచర్లు నూనె కవిత, పడిదం స్వరూప, ఆయా పెండ్యాల జ్యోతి, సీఏ పడిదం మహేందర్, ఆశా కార్యకర్త పడిదం రేణుక, తదితరులు పాల్గొన్నారు.

వెల్జీపురంలో ప్రత్యేక గ్రామసభ



కలంజ్యోతి, ఇల్లంతకుంట (అక్టోబర్ 2) : మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్థానిక వెల్జీపురం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనుల గుర్తింపు, ప్రణాళికపై ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో గ్రామాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, రాబోయే ఆర్థిక సంవత్సరంలో చేపట్టాల్సిన పనులపై విస్తృతంగా చర్చించి తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బాపూజీ దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ, ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయానికి ఉపయోగపడే పనులతో పాటు గ్రామ ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కంకణాల శ్రావణి నరేష్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ గుండా వెంకటేశం, వార్డు సభ్యులు గొల్లకమటి మల్లవ్వ శంకరయ్య, బొజ్జ శ్రీనివాస్, సంగెం ముత్తవ్వ, దేశెట్టి కవిత బాబు చందర్, వెలిచాల భారతి శ్రీనివాస్, బొల్లారం ప్రసన్నకుమార్, పంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్, అంగన్‌వాడీ టీచర్లు జింక మంజుల, గోలి లక్ష్మి, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైస్ మిల్లు సీజ్!

తనిఖీల్లో 3,720 మెట్రిక్ టన్నుల ధాన్యం కొరత

కలంజ్యోతి, నిర్మల్ (అక్టోబర్ 2) : కుంటాల మండలం కల్లూరులోని శ్రీ ఆంజనేయ రైస్ మిల్లులో రెవెన్యూ అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టి, ధాన్యం నిల్వల్లో భారీ వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించి మిల్లును సీజ్ చేశారు. రికార్డుల ప్రకారం మిల్లులో 1,11,000 సంచుల (4,440 మెట్రిక్ టన్నులు) ధాన్యం ఉండాల్సి ఉండగా, క్షేత్రస్థాయిలో కేవలం 18,000 సంచులు (720 మెట్రిక్ టన్నులు) మాత్రమే ఉన్నట్లు తేలింది. ఏకంగా 93,000 సంచుల (3,720 మెట్రిక్ టన్నులు) ధాన్యం కొరత ఏర్పడటంతో అధికారులు తీవ్రంగా పరిగణించి మిల్లుతో పాటు అందులోని ధాన్యం లారీని తక్షణమే సీజ్ చేశారు. రైస్ మిల్లర్ అందుబాటులో లేకపోవడంతో శనివారం పంచనామా



నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ధాన్యం నిల్వల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో తహసిల్దార్ కమల్ సింగ్‌తో పాటు పలువురు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

నన్నే ఎమ్మెల్యేగా ప్రకటించాలి!

▶▶ మొదటిపేజీ తరువాయి

స్పష్టం చేశారు. దానం ఎన్నికను సవాల్ చేస్తూ తాను హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై తుది తీర్పు వచ్చే వరకు ఉపఎన్నిక నిర్వహించవద్దని ఆమె కోరారు. మీడియాతో మాట్లాడిన ఆమె.. ఎన్నికల పిటిషన్‌పై తీర్పు రాకముందే ఉపఎన్నికలకు వెళ్లరాదని గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులు ఉన్నాయని, తన పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోకుండా ముందుకెళ్తే మళ్లీ కోర్టును ఆశ్రయిస్తానని తెలిపారు.

పిటిషన్ తేలేదాకా నోటిఫికేషన్ ఇవ్వబోం: ఈసీ మరోవైపు విజయారెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పెండింగ్‌లో ఉన్నందున, అది తేలే వరకు ఖైరతాబాద్ ఉపఎన్నిక నోటిఫికేషన్ విడుదల చేయబోమని హైకోర్టుకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) తరపు న్యాయవాది స్పష్టం చేశారు. దీనిపై అధికారికంగా అఫిడవిట్ దాఖలు చేయాలని ధర్మాసనం ఈసీని ఆదేశిస్తూ తదుపరి విచారణను అక్టోబర్ 6వ తేదీకి వాయిదా వేసింది. పార్టీ ఫిరాయింపుల కేసులో దానం నాగేందర్‌పై అనర్హత వేటు పడటంతో ఖైరతాబాద్ స్థానం



ఖాళీ అయిన విషయం తెలిసిందే. అయితే విజయారెడ్డి పిటిషన్‌తో ఉపఎన్నిక ప్రక్రియ తాత్కాలికంగా న్యాయపరమైన చిక్కుల్లో పడింది.

కలంజ్యోతి
తెలుగు దినపత్రిక
6
www.kalamjyothi.com

పేదల చెంతకు కార్పొరేట్ వైద్యం

- ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన
- సేవా దృక్పథంతో ముందుకు సాగడం అభినందనీయం
- మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు



కలంజ్యోతి, దుగ్గొండి (అక్టోబర్ 2) : రాజకీయాలకు అతీతంగా పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో మెగా వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు పేర్కొన్నారు. దుగ్గొండి మండలం గిర్నిబావిలోని కనిష్క ఫంక్షన్ హాల్‌లో జనతా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో బంధన్ హాస్పిటల్స్, శంకర కంటి ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని, 4వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మారావు మాట్లాడుతూ సమాజ సేవలో యువతకు రాణా ప్రతాప్ రెడ్డి ఆదర్శంగా నిలుస్తున్నారని, జనతా ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఉమ్మడి వరంగల్ జిల్లాకే స్ఫూర్తిదాయకమని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

1,178 మందికి కంటి పరీక్షలు, 93 మందికి సర్జరీలు..

ఈ శిబిరంలో శంకర కంటి ఆసుపత్రి నిపుణులు 1,178 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, శస్త్రచికిత్సలు అవసరమైన 93 మందిని గుర్తించారు. వీరికి హైదరాబాద్‌లోని శంకర కంటి ఆసుపత్రిలో ఉచిత సర్జరీలతో పాటు మందులు అందజేయనున్నారు. మరోవైపు బంధన్ హాస్పిటల్స్‌కు చెందిన 12 మంది స్పెషలిస్ట్ వైద్యులు సుమారు 900 మందికి పైగా రోగులకు జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్స్, ఈఎన్‌టీ, గైనకాలజీ, పీడియాట్రిక్స్ తదితర విభాగాల్లో పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. చికిత్సలకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తామని ఆసుపత్రి ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో జనతా ట్రస్ట్ సభ్యులు, వైద్యులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.







గాంధీజీకి కాంగ్రెస్ నివాళి

కలంజ్యోతి, చెన్నారావుపేట (అక్టోబర్ 2) : మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.



హనుమాన్ చాలీసానే నాకు ధైర్యాన్నిచ్చింది



కలంజ్యోతి, న్యూఢిల్లీ : దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు 174 మంది ప్రయాణికులతో వెళ్తున్న 'ఫ్లైదుబాయ్' విమానంలో కోపైలట్ జరిపిన కత్తిపోట్ల దాడి నుంచి తృటిలో ప్రాణాలతో బయటపడిన భారత సంతతి కెప్టెన్ స్మిత్ మచ్చార్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వీడియో కాల్‌లో మాట్లాడారు. విమానం గాల్లో ఉండగానే కోపైలట్ విచక్షణారహితంగా దాడి చేసి కిందికి దించేస్తున్న అత్యంత భయానక స్థితిలో, తీవ్ర రక్తస్రావమవుతున్నా కెప్టెన్ ప్రదర్శించిన అసాధారణ సమయస్ఫూర్తిని, ధైర్యసాహసాలను ప్రధాని ప్రశంసించారు. భారతీయులు ఇతరుల ప్రాణాలు తీసేవారు కాదని, ఇతరులను కాపాడేందుకు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టే విశిష్ట గుణం ఉన్నవారని ప్రధాని మోడీ ఈ సందర్భంగా కొనియాడారు.

కాక్‌పిట్ తలుపు తెరిచి ప్రాణాలు కాపాడా

దాడి జరిగిన భయానక క్షణాలను స్మిత్ గుర్తుచేసుకుంటూ.. తీవ్ర గాయాలపాలైనా విమానం నేలకూలకుండా కాపాడటానికి, ప్రయాణికులను రక్షించడానికి కాక్‌పిట్ తలుపులు తెరిచి సిబ్బంది సాయం తీసుకున్నట్లు తెలిపారు. ఆ పెను ప్రమాద సమయంలో తనకు 'హనుమాన్ చాలీసా' మాత్రమే కొండంత ధైర్యాన్నిచ్చిందని, భగవంతుడే రక్షకుడిగా నిలిచాడని భావోద్వేగానికి లోనయ్యారు. ఈ ఘటన అనంతరం విమానాన్ని సౌదీ అరేబియాలోని తబుక్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా ల్యాండ్ చేసి, స్మిత్‌ను మెరుగైన వైద్యం కోసం యూఏఈకి తరలించారు. యూఏఈలోని భారత రాయబారి దీపక్ మిట్టల్ ఆసుపత్రిలో ఆయనను పరామర్శించగా, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, వేగంగా కోలుకుంటున్నారని వైద్యులు తెలిపారు.



గాంధీజీ జీవితం ఆదర్శనీయం

ఎస్పీ మహేష్ బి. గితే

కలంజ్యోతి, ఎల్లారెడ్డిపేట (అక్టోబర్ 2) : జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో బాపూజీ చిత్రపటానికి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సత్యం, అహింస మార్గాలను అనుసరిస్తూ యువత ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని సూచించారు. బాపూజీ నమ్మిన సిద్ధాంతాలు, విలువలను నిబద్ధతతో ఆచరించడం వల్లే ఆయన కీర్తి ప్రపంచవ్యాప్తంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్ఐలు సురేష్, రమేష్, సీఐలు మోగిలి, మధుకర్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



అర్హులందరికీ రేషన్ కార్డులు

కలంజ్యోతి, చెన్నారావుపేట (అక్టోబర్ 2) : మండలంలోని చెరువుకొమ్ము తండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహబూబ్ సింగ్, ఉప సర్పంచ్ కొర్ర మోహన్, పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



మృతుల కుటుంబాన్ని ఆదుకోవాలి

ఎల్లారెడ్డిపేట మండల మున్నూరు కాపు సంఘం

కలంజ్యోతి, ఎల్లారెడ్డిపేట. (అక్టోబర్ 2) : పొలంలో కరెంట్ షాక్‌కు గురై దుర్మరణం చెందిన గంట దేవయ్య, గంట లక్ష్మి దంపతుల కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఎల్లారెడ్డిపేట మండల మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. స్థానిక సంఘ భవనంలో శుక్రవారం సమావేశమై మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించి ప్రగాఢ సంతాపం తెలిపారు. కష్టపడి జీవించే నిరుపేద వ్యవసాయ కుటుంబాన్ని ఆకస్మిక విద్యుత్ ప్రమాదం బలితీసుకోవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు మెడిశెట్టి శ్రీనివాస్, జిల్లా ప్రచార కార్యదర్శి బండారి బాల్‌రెడ్డి, ప్రతినిధులు మీసం రాజు, కిష్టయ్య, ఉప్పుల రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

కలం జ్యోతి
తెలుగు దినపత్రిక

నా లక్ష్యం అదే..

తన నిజమైన లక్ష్యం దర్శకత్వం వహించడమేనని, భవిష్యత్తులో తప్పకుండా మెగాఫోన్ పడతానని ప్రముఖ నటి అక్షర హాసన్ స్పష్టం చేశారు. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆమె తన కెరీర్ ఆరంభ విశేషాలను పంచుకుంటూ.. తాను తొలుత కొరియోగ్రాఫర్‌గా స్నేహితుల మ్యూజిక్ వీడియోలకు పనిచేశానని, దర్శకత్వంపై ఉన్న ఆసక్తితోనే సహాయ దర్శకురాలిగా మారానని వెల్లడించారు. నటనను ప్రయత్నించకుండా వదులుకోకూడదనే ఉద్దేశంతోనే వెండితెరకు పరిచయమయ్యానని తెలిపారు. చిత్రసీమలోకి రావాలని తల్లిదండ్రులు కమల్ హాసన్, సారిక తమపై ఎలాంటి ఒత్తిడి తీసుకురాలేదని, పూర్తి స్వేచ్ఛనివ్వడంతో తమపై ఉన్న పెద్ద భారం దిగిపోయిందని పేర్కొన్నారు. తాము నటించిన చిత్రాలు విడుదలైన తర్వాత తప్పులుంటే కుటుంబసభ్యులు మొహమాటం లేకుండా ముఖం మీదే విమర్శిస్తారని ఆమె పేర్కొన్న వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి.